కెవి ప్రిన్సిపల్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రీయ విద్యాలయ నూతన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన మునిష్ మీనాను కెవి పేరెంట్స్ అసోసియేషన్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ప్రిన్సిపల్ ఛాంబర్ లో ఆయనకు మొక్కను అందజేశారు. విద్యాలయాభివృద్ధికి కెవి పేరెంట్స్ అసోసియేషన్ సహకారం అందించాలని కోరారు. త్వరలో కెవి పరిశీలనకు ఉన్నతాధికారులు వస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి అవసరమైన సహకారం తప్పక అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కెవి బస్ రూట్ -1 కన్వీనర్ రమేష్ బాబు, కో -కన్వీనర్ మురళీమోహన్, రూట్ 3 కో - కన్వీనర్ విశ్వనాథ్, రూట్ 4 కన్వీనర్ పవిత్రన్, కో -కన్వీనర్ గంగాధర్, ఇందిరా, అసోసియేషన్ కోశాధికారి జితేంద్ర పాల్గొన్నారు.

వామ్మో.. 'వైరల్'!!

జిల్లాను వైరల్ ఫీవర్ వణికిస్తోంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. వాతావరణ మార్పులు, ఇటీవల కురిసిన వర్షాలు, అధ్వాన పారిశుధ్యం నేపథ్యంలో జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. డిఎంహెచ్ఒ, మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్, పారిశుధ్య శాఖల ప్రణాళికా లోపం వల్లే ప్రజారోగ్యానికి నష్టం వాటిల్లుతోందనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. సదరు శాఖల నిర్లక్ష్యం కారణంగా జిల్లా వ్యాప్తంగా స్వల్ప వ్యవధిలోనే వేలాది మంది బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

- **జిజిహెచ్‌లో పడకలు హౌస్‌ఫుల్**
- **జిల్లా వ్యాప్తంగా 22,639 కేసులు నమోదు**
- **ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు కిటకిట**
- **సామాన్యుల జేబులకు భారీగా చిల్లులు**

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా వైరల్ జ్వరాల బారిన పడింది. ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు 22,639 మంది జ్వరాల బారిన పడడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున జ్వరాల కేసులు నమోదు కావడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. ఈ లెక్కన మండలానికి వందలాది మందికిపైగా జ్వరాల బారిన పడ్డారు. ప్రభుత్వాస్పత్రుల్లో నమోదైన అధికారిక జ్వరాలను మినహాయిస్తే ప్రయివేటు ఆస్పత్రులకు చేరిన కేసుల సంఖ్య ఇంతకు రెట్టింపు ఉండే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, పంచాయతీ, ఆర్‌డబ్ల్యుఎస్, పారిశుధ్య శాఖలు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉరుముతోంది.

జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న రోగులు (ఫైల్‌ఫోటో)

జిజిహెచ్‌లో పడకలు ఫుల్!

జిజిహెచ్‌లో ఒపి, ఐపి పేషంట్ల సంఖ్య పతాక స్థాయికి చేరుకుంది. 750 పడకలు కలిగిన ఐపిలో ఎన్నడూ లేని విధంగా 740 పడకలు నిండిపోయాయి. ఒపి పేషంట్లను పరిశీలిస్తే సాధారణంగా 1235 నుంచి ఎన్నడూ లేని విధంగా 1600 మంది వైద్యసేవల నిమిత్తం హాజరు కావడం ఆందోళన కలిగిస్తోంది. అత్యధికంగా వైరల్ ఫీవర్స్ బారిన పడిన రోగులు ఉన్నారు. 2022 ఏప్రిల్ నుంచి సుమారు 123 డెంగీ కేసులు నమోదు కాగా నేటికి 263 డెంగీ కేసులు నమోదయ్యాయి. ఐదేళ్ల కిందట జిల్లాను డెంగీ కేసులు చుట్టుముట్టడంతో తిరుపతి, కర్నూలు, చెన్నయ్ పట్టణాల్లోని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులకు జ్వర పీడితులు పరుగులు తీసిన సంగతి తెలిసిందే.

జ్వర పీడితులతో కిటకిట

ఒంటిమిట్ట నుంచి కొండాపురం మండలాల వరకు జ్వర పీడితులే ఉండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులనే తేడా లేకుండా జ్వరపీడితులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరాల బారిన పడిన వారికి వారం రోజుల వరకు నీరసం వంటి సమస్యలతో సత మతమవుతున్నారు. ఇంటికి ఒకరు చొప్పున వైరల్ జ్వరాల బారిన పడినట్లు తెలుస్తోంది. ఫలితంగా జిల్లాలోని పలు పేద, సామాన్య కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా యి..

ప్రయివేటుకు పరుగులు

జిల్లాలోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సి ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యంపై భరోసా లేకపోవడంతో ప్రయివేటు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఇంటికి ఒకరు, ఇద్దరు సుమారు రూ.10 వేలు వెచ్చించి వైద్యసేవలు పొందుతున్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ పారిశుధ్యశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్య శాఖల మధ్య సమన్వయం కొరవడడంతో జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోందనే వాదన వినిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 22,639 వైరల్, 263 డెంగీ, ఎనిమిది మలేరియా, 142 టైఫాయిడ్ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.

జ్వర పీడితుల డేటా లేదు

జ్వరాల డేటా లేదు. జగనన్న సురక్ష కార్యక్రమంతో పాటు జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. జ్వరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నాం.

- నాగరాజు, డిఎంహెచ్ఒ, కడప.

సంతృప్తి స్థాయిలో ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

విసిలో పాల్గొన్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడంతో పాటు ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి భూ రీ సర్వే, జాతీయ రహదారుల లాండ్ అక్విజేషన్, ఈ క్రాప్ బుకింగ్స్, ఖరీఫ్ పంటలు, రైతుల రుణాలు, ప్రాధాన్యత భవనాలు, జల్ జీవన్ మిషన్, జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ తదితర అంశాలపె రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్ఒ గంగాధర గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సూచనలు, ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలని, ప్రజల నుండి అందే స్పందన అర్జీలకు వేగవంతంగా, సంతృప్తి కరంగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాలో భూ రీ సర్వే ఫేస్ -1 కింద 86 గ్రామాల్లో ఫేస్ -2 కింద 99 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. భూ రీ సర్వే ఫేస్-3 కింద 100 గ్రామాల్లో ఎక్కడ పెండింగ్ లేకుండా, గ్రౌండ్ ట్రూతీంగ్, గ్రౌండ్ వాలిడేషన్ చేసి, స్టోన్ ప్లాంటేషన్ పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ క్రాప్ 100 శాతం పూర్తి చేశామని, ఇకెవైసి 98 శాతంతో రాష్ట్రం లోనే వైఎస్సార్ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ గోడౌన్స్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బికె, హెల్త్ క్లినిక్ లు స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అన్ని అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో డ్వామా పీడీయదు భూషణ్ రెడ్డి, డిపిఒ ప్రభాకర్ రెడ్డి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్, సర్వే ఏడి మురళీ కృష్ణ, డిసిఒ సుభాషిణి, అర్‌డబ్లూఎస్ ఈరన్న, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, సిపిఒ వెంకటరావు, అనిమల్ హస్బెండరీ శాఖ అధికారిని శారదమ్మ, పిఆర్ ఎస్ఇ శ్రీనివాసులురెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో 32 మండలాలలో రబీ సీజన్‌లో విస్తారంగా శనగ పంటను సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన విత్తన శనగలను నాసిరకంగా ఉన్నాయని, సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి తెలిపారు. గురువారం రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా శనగలు కాంట్రాక్టర్‌కు అప్పజెప్పారని పేర్కొన్నారు. సీడ్స్ సర్టిఫికేషన్ ఆఫీసర్లు కాంట్రాక్టర్‌తో లాలూచీ పడిన కారణంగానే నాసిరకపు శనగలు రైతులకు పంపిణీ చేశారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో శనగలు రూ. 6,800 ఉంటే కాంట్రాక్టర్‌కు రూ. 8100 ధర నిర్ణయించి విత్తన అభివృద్ధి సంస్థ కొనుగోలు చేసిందని రాయితీ రూ.3200 (40 శాతం)పోను రైతు వాటా క్వింటాల్ ధర రూ.4860 చెల్లించారని పేర్కొన్నారు. కమలాపురం, ఎర్రగుంట్ల, వీరపనేనిపల్లి, రాజుపాలెం మండలాల్లో నాసిరకపు శనగలు, నాణ్యత లేవని రైతులు తిరిగి వెనక్కి పంపారని చెప్పారు. 24 వేల క్వింటాళ్లు నాసిరకం శనగలు పంపిణీ చేశారని వీటి విలువ రూ.81 లక్షలు విలువచేసే నాశరకం శనగలు పంపిణీ చేశారని పేర్కొన్నారు. నాసిరకప్పు శనగలు బాగా లేవని రైతులు ఫిర్యాదులు చేస్తే వెనక్కి పంపిస్తామని, నచ్చకపోతే వెనక్కి తీసుకుంటామని అధికారులు చెప్పడం సరైనది కాదని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో జిల్లా వ్యవసాయ శాఖ, సీడ్స్ అధికారులు ఎందుకు కాంట్రాక్టర్ పై మౌనంగా ఉన్నారని చెప్పారు. విత్తన శుద్ధి చేసే సందర్భంలో సీడ్స్ సర్టిఫికేషన్ అధికారులు కాంట్రాక్టర్ తో లాలూచీ పడిన కారణంగానే నాసిరకపు శనిగలు రైతులకు అందాలని పేర్కొన్నారు. రైతులకు మేలైన శనగలు ఇవ్వకపోతే ప్రత్యక్ష ఆందోళనకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డి.సి.గోవిందరెడ్డి

అందరికీ వైద్యం అందాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- పోరుమామిళ్ళ టౌన్

గ్రామీణ ప్రజలకు వారి సొంత ఊరిలోనే వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలు అందుబాటులోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో నూతనంగా రూ.3 కోట్లతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆసుపత్రి భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధచూపి, అధునాతన సౌకర్యాలతో నూతన ఆసుపత్రి భవనాలు నిర్మాణంకోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ, అందరి మదిలో స్థిర స్థాయిగా నిలిచిపోయారన్నారు బద్వేలు నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేసి అభివృద్ధి చేస్తున్నారన్నారు. వైద్యులు అందించే చికిత్సలు రోగులకు పదికాలల పాటు గుర్తుండి పోవాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అందరూ కృషిచేయాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణచక్రవర్తి, నృత్య కళా కారుల సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ శకునాల ఈశ్వరమ్మ, సిహెచ్‌సిఒ, వైద్యులు, నాయకులు, డి ఈ నరసింహరెడ్డి, ఈ ఈ బాలరాజు సి.బాషా, చెన్నూ రాజశేఖర్, సాదు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, రమణారెడ్డి, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, కాంట్రాక్టర్ సందీప్ రెడ్డి, కరెంట్ రమణారెడ్డి పాల్గొన్నారు.

మెగా వాకథాన్‌కు అపూర్వ స్పందన

ప్రజాశక్తి -కడప అర్బన్

ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవ సందర్భంగా ఎముకలు, కీళ్ల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన కోసం విద్యాసాగర్ హాస్పిటల్, విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'మెగా వాకథాన్' నిర్వహించారు. గురువారం వాకథాన్‌ను మేయర్ సురేష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, లయన్స్, రోటరీ క్లబ్ నిర్వాహకులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, పుర ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. విద్యాసాగర్ హాస్పిటల్ నుంచి మహావీర్ సర్కిల్ వరకు ప్లకార్డ్స్‌తో వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎముకలు, కీళ్ల సంరక్షణకు - తొలి దశలో వ్యాధిని నిర్ధారించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, రోజువారీ వ్యాయామం, సమతుల్యమైన ఆహారపు అలవాట్లు, క్వాడ్రిసెప్స్ వ్యాయామాలు కీలకమని పేర్కొన్నారు. ప్రాథమిక దశలోనే వైద్యుని సంప్రదించి దీర్ఘకాలిక సమస్యల నివారణకు అవసరమైన సూచనలు చేశారు. మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రాచీన కాలంలో మన పూర్వీకులు నడక ద్వారానే అన్ని పనులు పూర్తి చేసేవారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నడవడానికి వ్యాయామం చేయటానికి కొంత సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పోతల వెంకటరామిరెడ్డి, ఇంటాక్ కన్వీనర్ చిన్నపరెడ్డి, లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ రంగనాథరెడ్డి, బాల ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

మెగా వాకథాన్‌లో మేయర్, డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

కెవికెను సందర్శించిన రైతులు

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండలంలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా గురువారం ముద్దనూరు మండలం వాటర్‌షెడ్ రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ. వీరయ్య మాటాడుతూ కృషి విజ్ఞాన కేంద్రంలో క్షేత్ర పరిశీలనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలు, అనేక శిక్షణా అవగాహనా కార్యక్రమాలు, రోగ నిర్ధారణ క్షేత్ర సందర్శనలు వంటి విస్తరణ సేవలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే కెవికె నమూనా క్షేత్రంలో పండించిన వివిధ పంటల నాణ్యమైన విత్తనాలను, అంటు, నారు మొక్కలను అలాగే వానపాముల ఎరువు, పుట్టగొడుగులు, విలువ ఆధారిత ఉత్పత్తులను, పండ్లు, కూరగాయలను రైతులకు అందిస్తామని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో రైతులకు సలహాలు, సూచనలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు కెవికెలోని సమాచార కేంద్రాన్ని, వానపాముల ఎరువు తయారీ కేంద్రం, బ్లాక్ బెంగాల్ మేకలు, గొర్రెల పెంపక కేంద్రం, కోళ్ళ పెంపక కేంద్రం, ప్రథమ ప్రక్రియ పరికరాలు, చిరుధాన్యాలకు విలువలు జోడించే యూనిట్‌ను, నీటి కుంటలను తదితర వాటిని ముద్దనూరు వాటర్‌షెడ్ రైతులు సందర్శించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్. వి. శిల్పకళ, సాయి మహేశ్వరీ, మానస మహేష్ బాబు, స్వామి చైతన్య , ఎర్రగుంట్ల వాటర్ షెడ్ ప్రాజెక్ట్ సిబ్బంది, 60 మంది ముద్దనూరు ప్రాంత వాటర్ షెడ్ రైతులు పాల్గొన్నారు.

పోస్టల్ సూపరింటెండెంట్‌గా రాజేష్

ప్రజాశక్తి- కడప అర్బన్

కడప పోస్టల్ డివిజన్ నూతన సూపరింటెండెంట్ జి. రాజేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గోవా, నరసరావుపేట ఎస్‌పిగా, కర్నూల్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. సాధారణ బదిలీలో భాగంగా కడప పోస్టల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు వేగంగా సేవలందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఎస్‌పి విజయ భాస్కర్, రెడ్డి బాషా, అహ్మద్ హుస్సేన్, ఇన్స్పెక్టర్లు అమర్నాథ్, సుబ్బారాయుడు, పిఎల్ఐ డెవలప్మెంట్ ఆఫీసర్, మునాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

15 నుంచి దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

అమ్మవారిశాల వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 15 నుంచి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ బెస్త వేముల రామ మహేష్, కోశాధికారి కాంబోజి గోపాలకష్ణ, కడప ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగ శ్రీనివాస్‌కుమార్, సహాయ కార్యదర్శి చింతకుంట పుల్లయ్యలు తెలిపారు. గురువారం స్థానిక అమ్మవారి శాల వీధిలోని వాసవి కల్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15న దీక్ష బంధన్ అలంకారం, 16న శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం, 17న అన్నపూర్ణాదేవి అలంకారం 18న గజలక్ష్మి దేవి అలంకారం, 19న శ్రీ మోహిని దేవి అలంకారం 20న సరస్వతీ దేవి అలంకారం 21న త్రిపుర సుందరి దేవి అలంకారం, 22న మహిషాసుర మర్దినిదేవి అలంకారం ఉంటుందని తెలిపారు. 23న విజయదశమి సందర్భంగా ఉదయం శత చండీ హెూమం 9.10 గంటలకు పూర్ణాహుతి, పంచామతాభిషేకం, 3 గంటలకు శమీ దర్శనం, రాత్రి 9 గంటలకు గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ చంద్రబాబు రెడ్డి

విద్యార్థులను అభినందించిన 'కందుల' యాజమాన్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

జెఎన్‌టియు పరిధిలో బిటెక్ పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించిన కెఎల్‌ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ అభినందించారు. ఇటీవల జెఎన్‌టియు పరిధిలో బిటెక్ ఫలితాలను విడుదల చేశారు. మూడవ సంవత్సరం విద్యార్థినులు జి.శ్రావణి ఉత్తమ ప్రతిభ చూపి 91.7, ఎస్. పావని 88.5, ఎస్. అంజుం 84.3 సాధించారు. ప్రిన్సిపల్ ఎం.వి. రత్నమ్మ విద్యార్థులను అభినందించి తాము నాణ్యమైన విద్యను అందించడం వల్లే విద్యార్థినులు ఇంతటి విజయాన్ని కైవసం చేసుకున్నారన్నారు. కళాశాల సిబ్బంది, సహచర విద్యార్థినులు ప్రతిభ చూపిన ఈ విద్యార్థినులను అభినందించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎస్. ముజాసిం 87.2, తోట మౌనిక 86.2, ఏ.ముని జాహ్నవి 85.5 శాతం ఫలితాలు సాధించారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న పుల్లయ్య

కాంగ్రెస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా చెప్పలి పుల్లయ్య

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం(కెకెసి) రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పలి పుల్లయ్య నియమితులయ్యారు. ఢిల్లీలో కార్మిక విభాగం జాతీయ అధ్యక్షుడు ఉదిత్ రాజు చేతులమీదుగా నియామక పత్రాన్ని చెప్పలి పుల్లయ్య అందుకున్నారు. కడప జిల్లాకు చెందిన పుల్లయ్య కాంగ్రెస్ పార్టీలో పలు రకాల పదవులకు బాధ్యత వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పాత కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా పనిచేసి పార్టీ పెద్దల మెప్పు పొందారు. కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు నియమితులై పుల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసే వారిని ఎప్పుడు మర్చిపోదని దానికి తానే నిదర్శనం అని తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు ఉదిత్ రాజు, కార్మిక విభాగం జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మమతా గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక విభాగాన్ని రాష్ట్రవ్యాప్తంగా భలోపేతం చేసి, పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం 249 పరుగులకు ఆలౌట్

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ - 23 మెన్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్ లో అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 249 పరుగులు చేసింది. 3 వికెట్లు నష్టానికి 78 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు 69.2 ఓవర్లలో 249 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని కె. ఎస్. రోహిత్ రోషన్ 98 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని అఖిల్ సాలుంకే 4, అజిత్ బాబు 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు ఆట ముగిసే సమయానికి 40.3 ఓవర్లలో 151 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని నిఖిలేశ్వర్ రెడ్డి 35 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని ఎస్ఎండి కామిల్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. **మొదటి ఇన్నింగ్స్‌లో కడప జట్టు 246..** కెఎస్ఆర్ఎమ్ క్రికెట్ మైదానంలో జరుగుతున్న వేరొక మ్యాచ్‌లో 8 వికెట్ల నష్టానికి 244 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు 93.0 ఓవర్లలో 246 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని ఆదిల్ హుస్సేన్ 63 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని సబ్జాన్ బాష అద్భుతంగా పోలింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 55.1 ఓవర్లలో 207 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని సాయి సూర్య తేజరెడ్డి 69 పరుగులు చేశాడు. కడప జట్టులోని ధనుష్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 6, ఎస్ఎండి అస్లాం 2 వికెట్లు తీసుకున్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో స్కిల్ కార్నివాల్ వేడుకలు నిర్వహించామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, సాయిబాబా విద్యా సంస్థల చైర్మన్ ఎం.వి.రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం సాయిబాబా విద్యా సంస్థల్లో స్కిల్ కార్నివాల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి కళల్లో, క్రీడల్లో, ఇతర రంగాల్లో విజయాలు సాధిస్తే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మగౌవాన్ని పెంచడం, మేధస్సును ప్రోత్సహించడం వేడుక ముఖ్య ఉద్దేశమని చెప్పారు. వైస్ చైర్మన్ ఎం.వి.సాయి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కిందట సాయిబాబా వింగ్ పాఠశాలను స్థాపించామన్నారు. తరగతికి 28 మంది విద్యార్థులు మాత్రమే ఉంటారని పేర్కొన్నారు. విద్యనేగాక అన్ని రంగాల్లో నైపుణ్యాలను గుర్తించడం, అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. వీరు భవిష్యత్‌లో నాయకులుగా తయారవుతారని చెప్పారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలో అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎం.వి .శ్రీదేవి, ప్రిన్సిపల్ అనితా ఫ్లారెన్స్, ఉపాధ్యాయుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - కడప

విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన అవసరమెంతైనా ఉందని ఆర్ట్స్ కళాశాల డాక్టర్ జి. రవీంద్రనాధ్ అన్నారు. గురువారం కళాశాలలో ఎన్‌సిసి ఆధ్వ ర్యంలో అమృత్ కలశ యాత్ర నిర్వహించారు. వాలంటీర్ల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో మాతృభూమి పట్ల బాధ్యతను పెంచుతుందని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై. సావిత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృ భూమి ఆవశ్యకతను తెలుసుకొని తమ వంతు కర్తవ్యంగా మాతృ దేశం రుణాన్ని తీర్చుకోఆలన్నారు. శివరామకృష్ణ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విరివిగా పాల్గొ నాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎ. నాగరాజు , వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ ఎం రమేష్, డాక్టర్ పి. రవి శేఖర్, మహేష్, రాజేశ్వరి, ఆదినారాయణ, సుధాకర్ రెడ్డి, భూషణ్ రెడ్డి, గిడ్డయ్య, బయపు రెడ్డి, విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను విస్మరిస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - కడప

యువతనుద్దేశించి మాట్లాడుతున్న తిరుమలేష్

అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చిన జగన్ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొజ్జా తిరుమలేష్, నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ డిమాండ్ చేశారు. యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గురువారం యూత్ కాంగ్రెస్ నేతలు కడప నగరంలోని యువతతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2,30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని అందుకోసం ప్రతి సంవత్సరమూ జనవరిలో ఉద్యోగ ప్రకటనల కాలపట్టిక (జాబ్ క్యాలెండర్) ప్రకటిస్తామని చెప్పారు. కానీ ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చారో, ఎన్ని ఉద్యో గాలు భర్తీ చేశారో తెల్ల కాగితంపై రాసి ఇవ్వాలన్నారు. ఉద్యో గాలు భర్తీ చేసే బటన్ మాత్రం ఎందుకు నొక్కలేదో జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలోని ఖాళీ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయకపోతే తిరుగుబాటు తప్పదని ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. సమా వేశంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, చంద్రశేఖర్, వంశీ రెడ్డి, సాయి, కిరణ్ పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలు అందరికీ అవసరం

కడప : యునెస్కో నిర్దేశిత జీవన నైపుణ్యాలు అందరికీ అవసరం అని విశ్రాంతి ఆచార్యులు, ఆంగ్ల కవి, రచయిత, విమర్శకులు డాక్టర్ రఘుపతి అన్నారు. కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో గురువారం ఆంగ్ల విభాగంలో జీవన నైపుణ్యాలు, ప్రెజెంటేషన్ స్కిల్స్ అను అంశం పై విశ్రాంత ఆచార్యులు, ఆంగ్ల కవి, రచయిత, విమర్శకులు, యోగి డాక్టర్ రఘుపతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ తమ అధ్యక్ష ఉపన్యాసంలో జీవన నైపుణ్యాల ఆవశ్యకతను వివరించారు. రఘుపతి మాట్లాడుతూ యునెస్కో నిర్దేశిత జీవన నైపుణ్యాలు అందరికీ అవసరం అని, వాటిని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలి అని ఉద్బోధించారు. ఈ సందర్భంగా ఆంగ్లంలో మార్కులు సాధించిన విద్యార్థులు, మహేశ్వరి, తన్మయిలకు నగదు బహుమతులు డాక్టర్ సతీష్ రెడ్డి అందచేశారు.

పశువులు, జీవాలకు టీకాలు తప్పక వేయించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

రైతులతో మాట్లాడుతున్న శ్రీనివాస

పశువులు, జీవాలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస పాడి రైతులకు సూచించారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో పశు వైద్య కేంద్రాన్ని గురువారం శ్రీనివాస తనిఖీ చేశారు. అనంతరం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆవు దూడలు, ఆవులు, కోడెలు, ఎద్దులలో ముద్ద చర్మ వ్యాధి సోకాకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. గొర్రెలు మేకలలో నీలి నాలుక వ్యాధి నివారణకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. పశు వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి, పాడి రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలకు వైద్యం చేశారు.

విద్యార్థులకు దంతాలపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

అవగాహన కార్యక్రమంలో రిమ్స్ డెంటల్ సిబ్బంది

మైదుకూరు సెయింట్ అల్ఫోన్స్ లిగోరి పాఠశాలలో విద్యార్థులకు దంతాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం రిమ్స్ డెంటల్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ డెంటల్ వైద్యులు కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, రిమ్స్ డెంటల్ వైద్యులు జ్యోత్స్న, సుధాకర్, విజయలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ బాషా పాల్గొన్నారు.

హోమియోపతి మందులు పంపిణీ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని నరహరిపురం జిల్లాపరిషత్ హైస్కూల్లో గురువారం హోమియోపతి మందులు పంపిణీ చేశారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి హోమియోపతి వైద్యాధికారి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ ఫీవర్ ద్వారా పిల్లల బాధపడుతున్నారని, ఈ క్రమంలో ముందస్తు చర్యగా మందులు తినిపిస్తున్నామన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ శాస్త్రి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐ మెయిన్స్ పరీక్షకు గడువును పొడిగించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మాట్లాడుతున్న శివకుమార్

ఎస్ఐ మెయిన్స్ పరీక్షలకు మూడు నెలల గడువు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ ఎస్ఐ మెయిన్స్ వాయిదా వేయాలని దేహ దారుఢ్య పరీక్షలో అవక తవకలు ఉన్నాయని అభ్య ర్థులు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నిరుద్యోగ అభ్యర్థులకు అనుగుణంగా 14,15న జరిగే పరీక్షలు వాయిదా వేసేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. నాలుగేళ్ల పోరాట ఫలితంగా వచ్చిన 6,511 పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు నోటిఫికేషన్ వచ్చిం దన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి అనేక సమస్యలను సృష్టించి నిరుద్యోగుల గందరగోళానికి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అధికారులే కారణ మన్నారు. తక్షణమే పోలీస్ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మె యిన్ పరీక్షలకు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆలో చించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి ఎల్లయ్య, తులసీశ్వర్ యాదవ్ పాల్గొన్నారు.

పేదలందరికీ పండుగ రోజు : కలెక్టర్

ప్రజాశక్తి - వేంపల్లె

ఇంటిని ప్రారంభిస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

మన ఊరు బాగుండాలి, మన ప్రజలు, మన సమాజం బాగుండాలి అనే దృక్పథంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకు వెళ్లాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు కోరారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో 7.43 లక్షల నూతన గృహాలకు సామూహిక గృహ ప్రవేశం చేసే కార్యక్రమాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోట జగనన్న కాలనీలో ప్రారంభించారు. ఇందులో భాగంగా వేంపల్లె పంచాయతీ పరిధిలోని 18.37 ఎకరాల్లో ఏర్పాటైన చింతలమడుగు పల్లె జగనన్న కాలనీ లేఅవుట్లో అన్ని వసతులతో రూపుదిద్దుకున్న గృహాలకు కలెక్టర్ గృహప్రవేశం చేసి లబ్ధిదారులతో సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు పేద ప్రజలందరికీ పండుగ రోజన్నారు. సొంతింటి కల సాకారమైన శుభదినం అన్నారు. చింతలమడుగుపల్లెలో 18.37 ఎకరాల్లో ఏర్పాటైన 500 ప్లాట్లలో 373 గృహాలు పూర్తయ్యాయన్నారు. ముందుగా కలెక్టర్ పలు గృహాల్లోకి వెళ్లి లబ్ధిదారులకు అభినందనలు తెలుపుతూ సంబరాల్లో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్లు గంగుల శైలజ, కె.లక్ష్మీ ఉష, ఎట్టి విజయలత, ఎంపిపి నల్లగారి గాయత్రి, జెడ్పిటీసీ మాచిరెడ్డి రవికుమార్రెడ్డి, ఎంపీటీసీ పఠాన్ రంతుల్లా ఖాన్, మండల కన్వీనర్ చంద్రఓబుల్రెడ్డి, గండి దేవస్థానం చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిపి గోగుల కొండయ్య, పులివెందుల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణశాఖ పీడీ కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పాడె మోస్తున్న ఫౌండేషన్ సభ్యులు

పట్టణంలోని నాగులకట్ట వీధికి చెందిన రంగ రవికుమార్ (41) అనే అనాథ మృతదేహానికి గురువరం మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించినట్లు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్రావు తెలి పారు. రవికుమార్ అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరూ ముందుకు రాక పోవడంతో తాము స్పందించామన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి చేయూ తనిచ్చిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, భార్గవ్ సాయి, సుమన్ బాబు, సాయి, సుబ్బయ్య, శ్రీరామ్, ఐ.ఓబులేసు, ఓ.ఓబులేసుకు ధన్యవాదాలు తెలి పారు. తమ శ్రీఅమ్మ శరణాలయంలోని వృద్ధుల కోసం దాతలు 90008 79801, 82972 53484 నంబర్లను సంప్రదించాలని లక్ష్మణ్రావు కోరారు.

ప్రొద్దుటూరు : మేముండగా ఎవరూ అనాథలు కారని మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ చైర్మన్ లక్షణ్మోరే అన్నారు. గురువారం నాగమల్లమ్మ (63) అనే అనాథ మృతదేహానికి వారు అంత్యక్రియలు నిర్వహించారు. నాగమల్లమ్మ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందింది. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు సాయంత్రం హిందూ స్మశానవాటికలో సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారం చేశారు. కార్యక్రమంలో భాస్కర్, సుమన్బాబు, శ్రీరాం, సుబహాన్, సుబ్బయ్య పాల్గొన్నారు.

వ్యవసాయానికి విద్యుత్ కోతలు

9 నుంచి 7 గంటలకు కుదింపు - ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గురిజాలోని విద్యుత్ సబ్స్టేషన్

వ్యవసాయ రంగానికి విద్యుత్ సమయం తగ్గింపుపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో 7 గంటల నుంచి 9 గంటలకు విద్యుత్ సమయం పెంచుతామని అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రకటించారు. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ను ఇచ్చారు. అయితే ఇటీవల కాలంలో తరచూ విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ఎల్ఆర్ పేరుతో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నారు. ఎప్పుడొస్తుందో చెప్పే పరిస్థితిలో లేమని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు తమ పంటలకు నీటి తడులు అందించేందుకు పొలాల వద్దనే ఉంటూ విద్యుత్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా గురువారం నుంచి విద్యుత్ సమయాన్ని 9నుంచి 7 ఏడు గంటలకు తగ్గిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సబ్స్టేషన్ సిబ్బంది విద్యుత్ సరఫరా సమయాన్ని తగ్గింపు సమాచారాన్ని రైతులకు తెలియజేస్తున్నారు. గతంలో మాదిరి కాకుండా విద్యుత్ 'ఎ' గ్రూపులో ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 3:30 వరకు, 'బి' గ్రూపులో ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు.

విద్యుత్ సమయం తగ్గింపుపై రైతుల ఆవేదన

విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయ రంగానికి రెండు గంటలు విద్యుత్ తగ్గింపు ప్రకటనపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వేరుశనగ, ఉద్ది ఇతర పంటలు తీవ్ర వర్షాభావంతో నీటి తడులు పంటలకు అందిస్తున్నారు. ఈ తరుణంలో విద్యుత్ సరఫరా సమయాన్ని తగ్గింపుపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తగ్గింపు

విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే విద్యుత్ సమయాన్ని తగ్గించాం. గతంలో ఇస్తున్న 9 నుంచి 7 గంటలకు తగ్గింపు చేశాం. ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఎఇ సుబ్రహ్మణ్యం కోరారు.

'అసాంఘిక కార్యక్రమాలకు ఎమ్మెల్యే అండదండలు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాట్లాడుతున్న జివి ప్రవీణ్కుమార్రెడ్డి

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలకు బిగ్బాస్ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్రెడ్డి అని టిడిపి ఇన్ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్రెడ్డి తెలిపారు. ఆ మేరకు గురువారం ఆయన తన కార్యాలయంలో ఆధారాలతో చూపిస్తూ మాట్లాడారు. దీనిపై శివాలయం సర్కిల్లో ప్రజల ముందు బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ఎక్కడైనా ప్రమాణానికి కూడా సిద్ధమన్నారు. ఎపికి సీఎం జగన్, మాకు సీఎం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి అని ప్రముఖ క్రికెట్ బుకీ మీ పక్కన కూర్చొని మాట్లాడలేదా అని ప్రశ్నించారు. గతంలో మా కుటుంబ సభ్యుల వద్దకు నువ్వు, మీ అన్న డబ్బు కోసం ఎన్ని సార్లు వచ్చి మా ఇంటి ముందు గడ్డిలో నిలబడ్డావో మర్చిపోయావా అన్నారు. ఎన్నికల ముందు అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతానాని చెప్పడం రాచమల్లు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాబివుల్లా, రాజుపాలెం టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథ్రెడ్డి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాచమల్లూ.. అహంకారపూరిత మాటలు మానుకో

ఎమ్మెల్యే రాచమల్లు అహంకారంతో మాట్లాడుతున్నారని, అలాంటి అర్థరహితమైన మాటలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సూచించారు. నెహ్రూ రోడ్లోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాచమల్లు అనే వ్యక్తి తన దగ్గర ఉన్నప్పుడు పోలీసులతో దెబ్బ లు తిన కుండా ఎన్నో సార్లు కాపా డానన్నారు. ఎమ్మెల్యేలా నేను ఏరోజూ అవినీతి సొ మ్ము కానీ, అవినీతిని కానీ ప్రోత్సహించలేదన్నారు. ప్రొద్దుటూరులో వైసిపి చేసే ప్రతి కార్యక్రమానికి రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక ఖర్చు క్రికెట్ బుకీలు పెడు తున్నారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు వెంట నిత్యం క్రికెట్ బుకీలు ఉంటా రన్నారు. ఎమ్మెల్యే అంటే ప్రజలకు జవాబుతనంగా ఉం డాలని సూచిం చారు. దోచుకోవడమే పనిగా పెట్టుకున్నావని ఎమ్మెల్యే నుద్దేశించిన పేర్కొ న్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. ఈసారి తనకు టికెట్ రాకపోయినా అందరం కలుసుకొని ప్రొద్దు టూరులో నిన్ను ఓడించి తిరుతామని వరద తెలిపారు. టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, వద్ది బాలుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సొంత నిధులు వెచ్చించి గ్రామాభివృద్ధి - ప్రభుత్వ సహకారంతో కనీస వసతుల కల్పన

గొరిగనూరులో నిర్మించిన గ్రామ సచివాలయం, విలేజీ క్లినిక్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు మండలంలోని గొరిగనూరు గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి కడప జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్ది నంబర్ వన్ స్థానంలో నిలపడమే తన లక్ష్యమని ఆ గ్రామ సర్పంచ్ పందింటి మత్తయ్య పేర్కొన్నారు. ఆ మేరకు ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ గొరిగనూరు గ్రామ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధి చేస్తానన్నారు. అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే సర్పంచ్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు గ్రామాభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నానన్నారు. సర్పంచ్గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ప్రభుత్వ సహకారంతో దాదాపు రూ.2 కోట్ల 55 లక్షలు విడుదల అయ్యాయన్నారు. ముఖ్యంగా కనీస వసతులు రోడ్ల రూ.30 లక్షలు, డ్రయినేజీ రూ.85 లక్షలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.42 లక్షలు, తాగునీటి సరఫరాకు రూ.10 లక్షలు, పారిశుధ్యం పనులకు రూ.2 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే గ్రామ సచివాలయం రూ.43 లక్షలు, విలేజ్ హెల్త్ క్లినిక్ రూ.22 లక్షలు, రైతు భరోసా కేంద్రం రూ.23 లక్షలు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అంతేకాకుండా గ్రామంలోని పేద ప్రజలకు జగనన్న కాలనీలో 60 గృహాలు మంజూర య్యాయని తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేరేందుకు తన పర్యవేక్షణలో ముందుకు సాగుతుందన్నారు. గొరిగనూరు గ్రామం లో కొత్తగా 220 వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. తన సొంత నిధులతో గ్రామంలో 14 విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం పెంపొందించేందుకు 150 మొక్కలు నాటామని ఆయన వివరించారు.

ఏర్పాటు చేసిన డ్రయినేజీ

స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గొరిగనూరు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వర్మి కంపోస్టు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో గొరిగనూరు గ్రామాన్ని నంబర్ వన్ స్థానంలో నిలపాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వేలాది రూపాయలను ఖర్చు చేస్తూ తల్లి దండ్రులకు భారంగా మారిన తరుణంలో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న తమ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచి గ్రామానికి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తనవంతు ప్రోత్సాహం అందించేందుకు స్పెషల్ క్లాసలను ఏర్పాటు చేశానన్నారు. 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థుల కోసం తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుడిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్రెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో గొరిగనూరు గ్రా మాన్ని మరింత అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని సర్పంచ్ మత్తయ్య తెలిపారు.

గొరిగనూరు సర్పంచ్ పందింటి మత్తయ్య

అన్ని రకాల వసతులతో వైద్య సేవలు

ప్రజాశక్తి - కలసపాడు

మాట్లాడుతున్న మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి

మండల అభివృద్ధి కోసం సమిష్టిగా అందరూ కలిసి పని చేయాలని మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రాజుపాలెం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఒ మహబూబ్బీ, వైస్ ఎంపిపి భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపిపి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. అనంతరం వృద్ధులకు కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్, జెఎస్సి కన్వీనర్ చిత్త రాజశేఖర్రెడ్డి, ఎంపిపి బోధనబోయిన నారాయణ, ఎపి టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్, ఏం. మురళీధర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, శ్రీధర్, అంగన్వాడీ సూపర్వైజర్ రత్నకుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చెన్నూరు :** ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ ఉన్నారు. గురువారం స్థానిక బాలికలు ఉన్నత పాఠశాలలో ఎంపిటిసి ముదిరెడ్డిరెడ్డి గీత అధ్యక్ష నిర్వహించిన జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 500 మంది రోగులు వివిధ రోగాలకు చికిత్స తీసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి. చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్ల వెంకటసుబ్బారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, శ్రీనివాసరాజు, వారి, మహమ్మద్ రబ్, మండల ప్రత్యేక వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, తాసిల్దార్ పటన్ అలీ ఖాన్, వైద్యాధికారి చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి పలుకు వైద్య సిబ్బంది, చెన్నూరు సర్పంచ్ వెంకటసుబ్బయ్య, కొండపాటి సర్పంచ సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, శివాల పల్లి సర్పంచ్ ఉమ్మడి సుదర్శన్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** జగనన్న సురక్ష వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పేర్కొన్నారు. గురువారం ఆలంఖాన్ పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రామరాజుపల్లి నాగార్జున మోడల్ స్కూల్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అలంఖాన్పల్లి, చిన్నమాచుపల్లి, రామరాజుపల్లి, పాలెంపల్లె ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 9వ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డ్ రాష్ట్ర చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు కార్పొరేటర్లు మధువర్ధన్ రెడ్డి, అరుణ ప్రభ, స్వర్ణలత, రాజశేఖర్ రెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, చౌటపల్లి శివా రెడ్డి, జయచంద్రా రెడ్డి, పస్తం అంజి, డాక్టర్స్ జిల్లా అధ్యక్షులు శివా నాయక్, నగర అధ్యక్షులు సతీష్ రెడ్డి, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **చాపాడు :** అన్ని రకాల వసతులతో గ్రామాల్లో ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ నాగరాజు, ఎమ్మెల్యే పరిశీలించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ను తిలకించారు. సీమంతంలో గర్భిణులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా ఎకడమాలజిస్ట్ ఖాజామొహిద్దీన్, డిపిఎంఓ సునీత, జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారులు కెవిఎస్వి పసాద్, ఎంవివి ప్రసాద్, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపిపి లక్ష్మమయ్య, మండల ప్రత్యేక అధికారి సురేష్రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ యామిని, వైద్యులు రాజేష్కుమార్, ఓబులేసు, కావ్య మాధురి, ఎస్ఎస్ తేజ, సర్పంచ్ శ్రీవిద్య, రైతు సలహా మండలి సభ్యులు నారాయణరెడ్డి, చంద్రమోహన్రెడ్డి, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

ప్రజాశక్తి - చాపాడు

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని ఓబులరెడ్డిపేట గ్రామ పంట పొలాల్లో 2.75 కిలోమీటర్ల మేర రూ.27లక్షలతో వేయనున్న గ్రావెల్ రోడ్డుకు గురువారం ఎమ్మెల్యే ఎస్.రఘు రామిరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రూ.22 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి సమ న్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మమయ్య, సింగిల్ విండో చైర్మన్ పాలగిరి వేమారెడ్డి, పెద్ద గురువలూరు సర్పంచ్ రాజేష్రెడ్డి, వైసిపి నాయకులు ఓబుళరెడ్డి, పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

- మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్రెడ్డి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మాట్లాడుతున్న దేవిరెడ్డి శ్రీకాంత్రెడ్డి

సింహాద్రిపురం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని వైసిపి మండల కన్వీనర్, మండల ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్రెడ్డి మాట్లాడుతూ మండలంలో రూ.10కోట్ల వ్యయంతో నూతనంగా తహశీల్దార్, ఎంపిడిఒ, కార్యాలయాలు పోలీస్స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పార్కు, నూతన ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. డిసెంబర్ నాటికి సింహాద్రిపురంలో జగనన్న కాలనీ ప్రారంభానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎఒ శివనాథ్రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నందున రబీ సీజన్లో సాగే పంటలను కాస్త ఆలస్యంగా మళ్లీ వర్షాలు పడిన తర్వాత విత్తు కోవాలని సూచించారు. ఎంపిడిఒ కృష్ణమూర్తి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కొంతమంది వాలంటీర్లు పనులు సక్రమంగా చేయడం లేదన్నారు. అలాంటి వారిని తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఆహార సలహా కమిటీ చైర్మన్ అరవిందనాథరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, పిఆర్ ఎఇ ఉదయ్ కుమార్రెడ్డి, ఈవోపీఆర్డి పద్మనాభరెడ్డి, ఉద్యానశాఖ విస్తరణాధికారి వీరారెడ్డి, ఎంఇఒ శ్రీనివాస్రెడ్డి, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు వస్తుందని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి అన్నారు. పట్టణంలోని నారాయణ గారి వెంకట శేషయ్య (78సంవత్సరాలు) గురువారం మృతి చెందారు. ఆయన భార్య సుబ్బలక్షుమ్మ, కుమారులు చంద్రశేఖర్, కోడలు త్రివేణి, మనవడు భార్గవ్కు చంద్రమౌళి నేత్రదానంపై అవగాహన కల్పించి నేత్రదానానికి అంగీకారం తెలిపేలా చేశారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు టెక్నీషియన్ హరీష్ మృతదేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సం దర్భంగా రాజు మాట్లాడుతూ సన్నిహితులు, బంధువులు ఎవరు మరణించినా నేత్రదానంపై అవగాహన కల్పించి 99665 09364, 70932 04537కు సమాచారం ఇవ్వాలని కోరారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సేవాసమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కలసపాడు

మాట్లాడుతున్న ఉప మండలాధ్యక్షులు అన్నా రెడ్డి భాస్కర్రెడ్డి

మండలంలో ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కలసపాడు ఉప మండల అధ్యక్షుడు అన్నా రెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. గురు వారం స్థానిక బ్రాహ్మణపల్లెలో మండల వాలంటీర్ల అధ్యక్షులు, రాజుపాలెం పంచాయతీ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డితో కలిసి గ్రామ సమస్యల పై ప్రజాశక్తితో మాట్లాడారు. రైతులకు సకాలంలో ఎరువులు అందడంలేదని పేర్కొన్నారు. అందులో ఒక యూరియా తప్ప ఫాస్పేట్ టు సల్ఫేట్ ఇతరత్రా ఎరువులు ఎందుకు రావడం లేదని వారు తెలిపారు. దీని ద్వారా రైతులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పెట్టిన పైరు సకాలంలో చేతికి రాక, వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రాలలో రైతులు తమ పంటలను నిల్వ ఉంచుకునేందుకు గిడ్డంగులను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో టైల్స్ మల్లికార్జున, నిమ్మకాయల అమర్నాథరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డీలర్ బాల్రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజినీర్ బాలయ్య పాల్గొన్నారు..

పొరుగు సేవల సిబ్బంది సంక్షేమానికి కృషి

- పశువైద్య కళాశాల ఆప్కాస్ సిబ్బంది కమిటీ అధ్యక్షులు ఆర్వి సుబ్బారావు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పశువైద్య కళాశాలలో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని స్థానిక పశువైద్య కళాశాల ఆప్కాస్ సిబ్బంది కమిటీ అధ్యక్షులు ఆర్వి సుబ్బారావు తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సంద ర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో గురువారం మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్ర సందర్భంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఉద్యోగుల ఇఎస్ఐ, పిఎఫ్ సమ స్యలను పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించి ఇస్తున్న వేతనాలను పెంపునకు కృషి చేస్తామన్నారు. తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

జాబ్మేళాలో 43 మంది ఎంపిక

ప్రజాశక్తి - చక్రాయపేట

స్థానిక పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో 2020-2023 సంవత్సరంలో ఉత్తీర్ణత పొందిన 55 మంది విద్యార్థుల్లో 43 మంది అమరరాజు కంపెనీ ద్వారా ఉద్యోగం పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన జాబ్మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా బంగారుపాలెం అమరరాజా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఈశ్వరరావు, డిప్యూటీ మేనేజర్ గురునాథ్పాల్గొన్నారు. పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో వివిధ రకాల ఎలక్ట్రీషన్, పిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, తోపా విభాగాలకు 68 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో అమరరాజా కంపెనీకి 45 మంది ఎంపికయ్యారని తెలిపారు. నెలకు రూ.10, 646 ఇస్తార న్నారు. ఉచితంగా భోజవ వసతి, 70-80 కిలో మీటర్ల మధ్యలో ట్రాన్స్పోర్టు సౌకర్యం కలదన్నారు. కార్యక్ర మంలో ట్రైనింగ్ అధికారి లక్ష్మీనారాయణ, పారిశ్రా మిక శిక్షణ కేంద్రం సిబ్బంది, ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

NAME CHANGE

My Name **AREM SRAVANTHI** Changed as **SANAMREDDY SRAVANTHI.**

SANAMREDDY SRAVANTHI, W/O. SANAMREDDY MALLIKA RJUNA REDDY,D.NO.3/52, Yerra cheruvupalli Village, Nandalur Mandal, Lebaka, Tangatur, Annamayya District, Andhra Pradesh, Pin-516151"Cell:9000920005